



# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం








సంపుటి : 3 | సంచిక : 320 | జులై 18 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


## భారత్‌లో సరికొత్త శకం..

# తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

హర్యానాలో తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలుకు పచ్చజెండా

- జింద్-సోనిపట్ మధ్య పరుగులు పెట్టనున్న హైడ్రోజన్ రైలు
- హర్యానాలో రూ.12,470 కోట్లకు పైగా విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం
- ఢిల్లీ-కత్రా మధ్య ప్రయాణ సమయాన్ని 14 నుంచి 6 గంటలకు తగ్గించనున్న కొత్త ఎక్స్‌ప్రెస్‌వే
- కురుక్షేత్రలో ఎలివేటెడ్ రైల్వే ట్రాక్, కొత్త మెడికల్ కాలేజీలను జాతికి అంకితం




స్వచ్ఛ ఇంధన రవాణా రంగంలో భారతీయ రైల్వే చారిత్రక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ రైలు, తన ప్రయాణానికి అవసరమైన విద్యుత్‌ను హైడ్రోజన్‌ను ఉపయోగించి స్వయంగా ఉత్పత్తి చేసుకుంటుంది. కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుంది.

ఈ 10 కోచ్‌ల రైలు హర్యానాలోని జింద్, సోనిపట్ మధ్య 90 కిలోమీటర్ల దూరాన్ని కేవలం రెండు గంటల్లో పూర్తి చేస్తుంది. 3,200 హార్స్‌పవర్ సామర్థ్యంతో పనిచేసే ఈ రైలు, ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా నిలిచింది. ఈ ఘనతతో హైడ్రోజన్ రైళ్లను నడుపుతున్న అతికొద్ది దేశాల సరసన భారత్ చేరింది.


(మిగతా 2వ పేజీలో..)

## హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలుకు పచ్చజెండా ఊపిన ప్రధాని

## దేశంలోనే తొలి హైడ్రోజన్ రైలు ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ!


**మన దునియా,హైదరాబాద్:జులై 17**

భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది దేశంలో హైడ్రోజన్ తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోడీ, శుక్రవారం ఉదయం 11:30 గంటలకు ప్రారంభిం చారు. హర్యానాలోని జింద్ - సోనీ ఫట్, మధ్య 89 కిలోమీట ర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది, ఉత్తర రైల్వేలో ప్రయో గాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు.ఎలాంటి కార్బన్ ఉద్గారాలను విడుదల చేయని ఈ ట్రైన్‌తో పర్యావరణా నికి ఎంతో మేలు చేకూరనుంది. కేవలం రూ. 5 నుండి ఈ రైలులో ఛార్జీలు ప్రారంభమవుతాయి. (మిగతా 2వ పేజీలో..)



## మెక్సికోలో భారీ భూకంపం.. 7.3గా నమోదైన తీవ్రత

- మెక్సికో దక్షిణ పసిఫిక్ తీరంలో భారీ భూకంపం
- రిక్టర్ స్కేలుపై 7.3గా నమోదైన భూకంప తీవ్రత
- గ్వాటెమాలా, ఎల్ సాల్వడార్ వరకు కంపించిన భూమి




మెక్సికో దక్షిణ పసిఫిక్ తీర ప్రాంతంలో భారీ భూకంపం సంభవించింది. గ్వాటెమాలా సరిహద్దుకు (మిగతా 2వ పేజీలో..)

## బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- రేపటి బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు హైకోర్టు అనుమతి
- శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ
- పోలీసులు అనుమతి నిరాకరించడంతో కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా నిర్వహించుకోవాలని స్పష్టమైన షరతులు
- ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్న కేటీఆర్

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శనివారం (మిగతా 2వ పేజీలో..)





## ప్రజలవద్దకే బ్యాంకులు వెళ్లే వ్యవస్థను మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది

### నరసరావుపేట రుణ వితరణ సభలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

**మన దునియా,నరసరావుపేట, జూలై 17**

పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన భారీ క్రెడిట్ అవుట్‌రీచ్--రుణ వితరణ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక చేరిక విధానాలను వివరించారు. 2014 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బ్యాంకింగ్ వ్యవస్థను గ్రామీణ ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా అనేక సంస్కరణలు చేపట్టామని ఆమె తెలిపారు. ప్రతి గ్రామానికి (మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## దేశంలోనే తొలి హైడ్రోజన్ రైలు ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ!

(మొదటి పేజీ తరువాయి)


ఛార్జీలు కేవలం రూ. 5 నుండి ప్రారంభమై రూ. 25 వరకు ఉం టాయి. ఈ హైడ్రోజన్ రైలు ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణ అవకాశాన్ని అందించనుంది. దీని ప్రారంభ ఛార్జీ, అనేక రైల్వే స్టేషన్ల లోని ప్లాట్‌ఫారమ్ టిక్కెట్ ఛార్జీల కంటే కూడా తక్కువ. ఈ రైల్లో మొత్తం 10 కోచ్‌లు ఉంటాయి. జింద్– సోనిపత్ మధ్య దాదాపు 90 కిలోమీటర్ల దూరాన్ని రెండు గంటల్లోనే పూర్తి చేస్తుంది. ఈ రైలు మార్గంలో 11 చోట్ల ఆగుతుంది. రోజుకు సుమారు 2,600 మంది ప్రయాణికులను తీసుకెళ్లనుంది. దీనిని స్వదేశీ హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీని ఉపయోగించి అభి వృద్ధి చేశారు. ఇది సాంప్రదాయ ఓవర్ హెడ్ విద్యుత్ తీగలు లేకుండా నడుస్తుంది. కార్బన్ ఉద్గారాలను విడుదల చేసే డీజిల్ రైళ్లలా కాకుండా.. ఈ హైడ్రోజన్ రైలు కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తుంది. దీంతో పర్యావరణా నికి ఎలాంటి హాని కలగదు. ఈ రైలును నడపడానికి అవసరమైన గ్రీన్ హైడ్రోజన్‌ను జింద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్లాంట్ నుండి సరఫరా చేస్తారు. సురక్షితమైన కార్యకలాపాలను నిర్ధారించడానికి ఈ ప్రాజెక్ట్‌లో అధునా తన భద్రతా ఫీచర్లు కూడా ఉన్నాయి.

## మెక్సికోలో భారీ భూకంపం.. 7.3గా నమోదైన తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

సమీపంలో చోటుచేసుకున్న ఈ భూప్రకంపనల ప్రభావం మెక్సికో సిటీతో పాటు ఎల్ సాల్వడార్ వరకు విస్తరించింది. యూఎస్ జియోలాజికల్ సర్వే నివేదిక ప్రకారం, రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 7.3గా నమోదైంది. చియాపాస్ తీరానికి సమీపంలోని అఖిలెస్ సెర్డాన్‌కు నైరుతి దిశగా 48 కిలోమీటర్ల దూరంలో, భూ అంతర్భాగంలో 15 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఈ ప్రధాన భూకంపానికి ముందు సముద్ర గర్భంలో స్వల్ప స్థాయిలో ప్రకంపనలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. భూకంప తీవ్రతకు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురై ఇళ్ల నుంచి వీధుల్లోకి పరుగులు తీశారు. మెక్సికో, గ్వాటెమాలా సరిహద్దుల్లోని సుచియాటే నగరంలో సునామీ ముప్పు పొంచి ఉందనే అనుమానంతో తీర ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు మేయర్ ఎల్మర్ పేర్కొన్నారు. మెక్సికో దక్షిణ సరిహద్దులోని కీలక నగరమైన టపచులాలో తొలుత స్వల్పంగా ప్రారంభమైన ప్రకంపనలు, కొద్దిసేపటికే తీవ్రరూపం దాల్చాయి. “మేము ఆసుపత్రిలోని రెండో అంతస్తులో ఉన్న సమయంలో భూమి కంపించడం మొదలైంది. తొలుత ఇది సాధారణ ప్రకంపనలే అని భావించాం, కానీ తీవ్రత పెరగడంతో అప్రమత్తమై భవనం నుంచి బయటకు వచ్చేశాం” అని ఓ ఉద్యోగిని అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధికి వివరించారు. గ్వాటెమాలా సిటీలో భూప్రకంపనలు దీర్ఘకాలం పాటు కొనసాగడంతో జనం ఆందోళన చెందారు. మెక్సికో సిటీలోని పలు ప్రాంతాల్లో భవనాలు ఒక్కసారిగా ఊగిపోయాయి. అయితే, భూకంపం సంభవించిన ప్రారంభ క్షణాల్లో దాని తీవ్రత నిర్దేశిత పరిమితిని మించకపోవడం వల్ల ఎర్త్‌క్వేక్ అలర్ట్ సిస్టమ్ మోగలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## జులై 20 వరకు బతుకుతా.. లేదంటే దెయ్యంగా తిరిగొస్తా: సోనం వాంగ్‌చుక్



జులై 20 వరకు తాను ఎలాగైనా బతుకుతానని.. లేదంటే దెయ్యంగా తిరిగి వస్తానని సామాజిక కార్యకర్త, విద్యావేత్త సోనం వాంగ్‌చుక్ అన్నారు. జంతర్‌మంతర్‌లో కొనసాగుతున్న తన నిరవధిక నిరాహార దీక్షను జులై 20 వరకు కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఆ రోజు నిర్వహించే ‘సంసద్ చలో’ ర్యాలీలో స్వయంగా పాల్గొంటానని ప్రకటించాడు. ఒకవేళ ఆ ఉద్యమం ఆశించిన స్థాయిలో విజయవంతం కాకపోతే దెయ్యంగా తిరిగి వస్తానని వ్యాఖ్యానించాడు. విద్యా వ్యవస్థలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. శుక్రవారానికి ఆయన దీక్ష 20వ రోజుకు చేరుకుంది. మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన 28వ రోజుకు చేరుకుంది. జులై 20న పార్లమెంట్ వరకు చేపట్టనున్న భారీ ర్యాలీని ఈ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిర్వాహకులు భావిస్తున్నారు. అదే రోజున పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం అవుతాయని తెలుస్తోంది. జంతర్‌మంతర్‌లో మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడిన వాంగ్‌చుక్.. తన శరీరం బలహీనపడినా మనోబలం మాత్రం ఏమాత్రం తగ్గలేదని చెప్పాడు. అదే ఉత్సాహంతో జులై 20న అందరూ పార్లమెంట్‌కు శాంతియుతంగా తరలిరావాలని పిలుపునిచ్చాడు. ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంట్‌లో తమ వినతిని వినిపిద్దామని పేర్కొన్నాడు. తన దీక్ష విరమించాలని కోరడం కంటే ర్యాలీలో పాల్గొని ఉద్యమానికి బలం చేకూర్చాలని ప్రజలను కోరాడు.

# ప్రజలవద్దకే బ్యాంకులు వెళ్లే వ్యవస్థను మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంకింగ్ సేవలు చేరుకోవాలని మాత్రమే కాకుండా వ్యవసాయ కూలీలు, రైతులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు, చిన్న వ్యాపారులు వంటి ప్రతి వర్గానికీ బ్యాంకు రుణాలు, ఆర్థిక సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని మోదీ ఆలోచన అని ఆమె పేర్కొన్నారు. ఎన్‌పీఏల నుంచి బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ వరకు 2019లో తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన నాన్–పర్ఫార్మింగ్ అసెట్స్ కారణంగా బ్యాంకింగ్ వ్యవస్థ తీవ్ర ఒత్తిడిలో ఉందని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. బ్యాంకులను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు రుణాలు అందించే సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పలు కీలక చర్యలు తీసుకుందని చెప్పారు.

**గ్యారంటీ లేకుండానే రుణం**

చిన్న వ్యాపారులు బ్యాంకు రుణం కోసం బంగారం లేదా ఇంటి పత్రాలు తాకట్టు పెట్టాల్సిన పరిస్థితిని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ హామీ విధానాన్ని అమలు చేసిందని ఆమె వివరించారు. తోపుడు బండిపై కూరగాయలు, పండ్లు విక్రయించే చిరు వ్యాపారులు, చిన్న రైతులు, మత్స్యకారులు, స్వయం ఉపాధి పొందుతున్న వారికి గ్యారంటీ లేకుండానే తక్కువ వడ్డీతో రుణాలు అందించే వ్యవస్థను ప్రధాని మోదీ ప్రవేశపెట్టారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మార్కెట్లలో తాను ప్రత్యక్షంగా చూసిన ఒక పరిస్థితిని నిర్మలా సీతారామన్ ఉదాహరణగా వివరించారు. రోజువారీ వ్యాపారం కోసం కొంతమంది వ్యాపారులు మధ్యవర్తుల వద్ద రూ. 1,000 అప్పు తీసుకుంటే చేతికి రూ. 900 మాత్రమే వచ్చేదని, సాయంత్రానికి మాత్రం పూర్తి రూ. 1,000 తిరిగి చెల్లించాల్సి వచ్చేదని చెప్పారు. ఇలాంటి అధిక వడ్డీ అప్పుల వల్ల చిన్న వ్యాపారులకు ఎలాంటి లాభం మిగలదని అందుకే ప్రభుత్వ హామీతో బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీ రుణాలు అందించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. 2004––2014 మధ్య కాలంలో రాజకీయ సిఫారసుల ఆధారంగా “ఫోన్ బ్యాంకింగ్” విధానంలో రుణాలు మంజూరు చేయించడంతో బ్యాంకులకు భారీ ఎన్‌పీఏలు వచ్చాయని నిర్మలా సీతారామన్ విమర్శించారు. అర్హతను పక్కనబెట్టి రాజకీయ ఒత్తిళ్లతో రుణాలు ఇవ్వడం వల్ల బ్యాంకింగ్ వ్యవస్థ దెబ్బతిందని అన్నారు. ఇప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా మారిందని, ఢిల్లీ నుంచి ఫోన్‌లు రావడం లేదని బ్యాంకులే గ్రామాలకు వెళ్లి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రుణాలు అందిస్తున్నాయని చెప్పారు. “బ్యాంకులు మీ దగ్గరకు వస్తున్నాయి... మీరు బ్యాంకుల కోసం తిరగాల్సిన అవసరం లేదు” అని ఆమె స్పష్టం చేశారు.

**నరసరావుపేట దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది**

నరసరావుపేటలో నిర్వహించిన ఈ భారీ క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమం ద్వారా 1,03,246 మంది లబ్ధిదారులకు రూ. 3,216 కోట్ల రుణాలు పంపిణీ జరగడం సాధారణ విషయం కాదని నిర్మలా సీతారామన్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన “వికసిత్ భారత్––2047” లక్ష్య సాధనలో బ్యాంకింగ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ప్రజలు తమకు లభించిన రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని, బ్యాంకులు కూడా వారికి అండగా నిలుస్తాయని హామీ ఇచ్చారు. రుణాలు పొందిన ప్రతి లబ్ధిదారుడు వాటిని ఉత్పాదక పెట్టుబడులుగా మార్చుకుని స్వయం ఉపాధిని విస్తరించుకోవాలని అదే దేశ ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది అవుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ ‘యువ సంగ్రామ సభ’కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన ‘యువ సంగ్రామ సభ’కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, బీఆర్ఎస్ శుక్రవారం హైకోర్టును ఆశ్రయించింది. లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సభ నిర్వహించాలని స్పష్టం చేస్తూ అనుమతించింది. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ సభను నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రియాంక గాంధీ ప్రకటించిన ‘యూత్ డిక్లరేషన్’ అమలు, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం వంటి అంశాలను ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. కోర్టులో విచారణ సందర్భంగా, ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం శాంతిభద్రతల సమస్యలు తలెత్తవచ్చని, పార్కింగ్ సౌకర్యం కూడా సరిగా లేదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, 17 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నా ఎందుకు నిర్ణయం తీసుకోలేదని అధికారులను ప్రశ్నించింది. చివరికు, రోడ్లను దిగ్బంధించడం లేదా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా సభను శాంతియుతంగా నిర్వహించాలని బీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# భారత్‌లో సరికొత్త శకం.. తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

**రూ.12,470 కోట్లతో రహదారుల అభివృద్ధి**

ఈ కార్యక్రమంతో పాటు హర్యానాలో రూ. 12,470 కోట్లకు పైగా విలువైన పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేసి, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా సుమారు రూ. 9,680 కోట్ల వ్యయంతో నిర్మించిన 158 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ–అమృత్‌సర్–కత్రా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ వల్ల ఢిల్లీ–కత్రా ప్రయాణ సమయం 14 గంటల నుంచి 6 గంటలకు, ఢిల్లీ–అమృత్‌సర్ ప్రయాణ సమయం 8 నుంచి 4 గంటలకు తగ్గనుంది. ఇది వైష్ణోదేవి యాత్రికులకు, పర్యాటకులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అదేవిధంగా అంబాలా–కాలా అంబ్, జింద్–గోహానా జాతీయ రహదారులను కూడా జాతికి అంకితం చేశారు. జింద్–గోహానా రహదారి వల్ల ప్రయాణ సమయం రెండు గంటల నుంచి 40 నిమిషాలకు తగ్గనుంది. హన్సీ–బరవాలా రహదారి విస్తరణ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

**వైద్యం, మౌలిక సదుపాయాలకు పెద్దపీట**

కురుక్షేత్ర నగరంలో రైల్వే క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిర్మించిన ఎలివేటెడ్ రైల్వే ట్రాక్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు. ఇది రైలు, రోడ్డు రవాణా వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచుతుంది. రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా భివానీలోని పండిట్ నేకీ రామ్ శర్మ ప్రభుత్వ వైద్య కళాశాల, నార్నౌల్‌లోని మహర్షి చ్యవన్ మెడికల్ కాలేజీ, రావు తులారామ్ ఆసుపత్రిని జాతికి అంకితం చేశారు. ఈ సంస్థల ద్వారా హర్యానాలో వైద్య విద్య, ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు సిక్కు గురువుల చరిత్ర, వారి త్యాగాలు, దేశ సంస్కృతికి వారు అందించిన సేవలను ఆధునిక టెక్నాలజీతో ప్రదర్శించేందుకు కురుక్షేత్రలో నిర్మించనున్న సిక్కు మ్యూజియానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులన్నీ హర్యానా సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# "హలో నిరుద్యోగి -- చలో సరూర్‌నగర్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: సాయిని ప్రసాద్ నేత






**ఖానాపూర్ ఆర్సి మన దునియా; జూలై 17:**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న "నిరుద్యోగ సంగ్రామ సదస్సు" కార్యక్రమాన్ని లక్షలాది మంది నిరుద్యోగ యువత పాల్గొని విజయవంతం చేయాలని ఎస్‌సీటీ చైర్మన్ రాష్ట్ర అధ్యక్షులు, టీఎన్ఎంవీఎస్, ఓయూజేఏసీ, బీఆర్ఎస్ యువ నాయకుడు సాయిని ప్రసాద్ నేత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక సంవత్సరం లోపు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, అనంతరం ఆ హామీని అమలు చేయకుండా నిరుద్యోగ యువతను నిరాశపరిచిందని విమర్శించారు. ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని ప్రశ్నించేందుకు, వారి సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడానికి ఈ "నిరుద్యోగ సంగ్రామ సదస్సు" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు భారత రాష్ట్ర సమితి వారి పక్షాన పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. జన్నారం మండలానికి చెందిన నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# డీసీపీ అగ్గిడి భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్టిఫైడ్ యాంటీ నార్కోటిక్స్ ఇంపాక్ట్ ట్రైనర్స్

**మన దునియా మంచిర్యాల, జూలై 17:**

హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ు+×జజజ)లో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ ఈగల్ (జూూ+ాజు) ఆధ్వర్యంలో, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్ఠాత్మక "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన యాంటీ నార్కోటిక్స్ డ్రగ్స్ అవేర్‌నెస్ వర్క్‌షాప్‌లో శిక్షణ పొందిన సర్టిఫైడ్ యాంటీ నార్కోటిక్స్ డ్రగ్స్ అవేర్‌నెస్ ట్రైనర్స్ కానిగంటి లక్ష్మణ్, అగూడ తిరుపతి, రాపల్లి రాజన్న, రాజేశం కుమ్మరి శుక్రవారం మంచిర్యాల జిల్లా డీసీపీ అగ్గిడి భాస్కర్, ఐపీఎస్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో పొందిన శిక్షణ, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమ లక్ష్యాలు, అలాగే మంచిర్యాల జిల్లాలో చేపట్టనున్న డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలపై డీసీపీతో ట్రైనర్లు చర్చించారు. డీసీపీ అగ్గిడి భాస్కర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, యువజన సంఘాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా



కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు. ఇంపాక్ట్ ట్రైనర్స్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి "డ్రగ్స్ రహిత మంచిర్యాల -- డ్రగ్స్ రహిత తెలంగాణ -- నషా ముక్త్ భారత్" లక్ష్య సాధనకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# టీ న్యూస్‌పై ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఖండనీయం -- బేషరతుగా క్షమాపణ చెప్పాలి: జర్నలిస్టుల డిమాండ్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం;జూలై 17:**

టీ న్యూస్ మీడియాపై ఖానాపూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఉమ్మడి జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంఘాల ఆధ్వర్యంలో జన్నారం మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి తహసీల్దార్ (ఎమ్మార్వో)కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, ప్రజలకు వాస్తవాలను యథాతథంగా చేరవేయడమే మీడియా బాధ్యత అని, జన్నారం మండలంలోని ఒక ప్రైవేట్ వాట్సాప్ గ్రూపులో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను టీ న్యూస్ యథాతథంగా ప్రసారం చేయడంలో ఎలాంటి తప్పు లేదన్నారు. తన వ్యాఖ్యలను సరిదిద్దుకోవాల్సింది పోయి మీడియాపై అసభ్య పదజాలంతో విమర్శించడం ప్రజాప్రతినిధి హోదాకు తగదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజాప్రతినిధుల పనితీరును ప్రశ్నించడం మీడియా విధి అని తెలిపారు. అలాంటి మీడియాపై వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని అన్నారు. తాను కూడా మీడియాలో పనిచేశానని చెప్పుకునే ఎమ్మెల్యేకు మీడియా విలువలు తెలియకపోవడం విచారకరమని, ప్రజల తరఫున ప్రశ్నించే మీడియా గొంతుకను అవమానించడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు టీ న్యూస్ అందించిన సేవలను రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకున్నారని, ఆ సంస్థపై చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని టీ న్యూస్ మీడియాకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి. లేనిపక్షంలో ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టు సంఘాలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించాయి.




# గ్రామపంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ!





**మన దునియా,హైదరాబాద్:జులై 17**

తెలంగాణలోని గ్రామ పంచాయతీల ఆర్థిక స్వేచ్ఛ దిశగా ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకుంది, గత ప్రభుత్వ హయాంలో పంచాయతీల సొంత నిధుల వాడకంపై విధించిన పరిమితు లను ఎత్తివేయబో తుంది ఇందులో భాగంగా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 70(3) కి సవర ణకు ప్రతిపాదనలు రెడీ చేస్తుంది... ఆర్థిక స్వయం ప్రతిపత్తిని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టబోతోంది. గ్రామ పంచాయతీల సొంత ఆదాయంపై వారికి పూర్తి స్వేచ్ఛ కల్పించే లా, ఈరోజు జరగబో యే మంత్రి వర్గ క్యాబి నెట్ సమావేశంలో తెలంగాణ పంచాయ తీ రాజ్ చట్టం-2018' సవరణకు ప్రభుత్వం ఆమోదం తెలపనుంది. దీనివల్ల నిధుల కోసం ప్రభుత్వ ట్రెజరీపై ఆధారపడాల్సిన అవసరం తప్పడమే కాకుండా.. గ్రామంలో వసూలైన డబ్బును వెంటనే స్థానిక అభివృద్ధి పనుల కోసం వేగంగా ఖర్చు చేసుకునే వీలు కలుగుతుంది. ఫలితంగా గ్రామాల్లో అత్యంత కీలకమైన తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహ ణ, వీధి దీపాల ఏర్పాటుతో పాటు ఇతర అత్యవసర మౌలిక వసతుల పనులు ఎక్కడికక్కడ ఎలాంటి జాప్యం లేకుండా మరింత వేగంగా సాగేందుకు మార్గం సుగమం కానుంది.

# తెలంగాణలో మద్యం ధరలు పెంపు

**మన దునియా,హైదరాబాద్:జులై 17**



తెలంగాణ రాష్ట్రంలో మద్యం ధరలు భారీ గా పెరగనున్నాయి. త్వరలో దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుంది. ధరలు పెంచాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా.. అధికారిక ప్రకటన మాత్రమే రావాల్సి ఉంది. మద్యం ధరల పెంపు నకు సంబంధించి రేవంత్ సర్కార్ ఓ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇటీవల వివిధ మద్యం తయారీ కంపెనీలతో సమావేశమైంది. అనంతరం పెరుగు తున్న ఖర్చుల కారణంగా మద్యం ధరలను పెంచాల్సిం దేనని కమిటీ ఓ నివేదిక సమర్పించిం ది. ఈ రిపోర్ట్ పరిశీల న అనంతరం.. మద్యం కంపెనీల డిమాండ్ల మేరకు ధరలను పెంచేందుకు రాష్ట్ర సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మందుబాబులపై మరింత భారాన్ని మోప నుంది. దాదాపు 20 శాతం మేరకు ధరలను పెంచనున్నారని తెలుస్తోంది. ప్రీమియం బ్రాండ్లకు సంబంధించి ఫుల్ బాటిల్‌పై రూ.100 వరకు పెరిగే అవకాశ ముండగా.. హయ్యర్ క్యాటగిరీ బ్రాండ్లపై రూ.120 పెరిగే ఛాన్స్ ఉంది. ఇక ఎక్కువ మంది కొనుగోలు చేసే చీప్ లిక్కర్ బ్రాండ్లపై రూ.90 వరకు పెరిగే అవకాశముందని తెలుస్తోంది.

# జన గణన తర్వాతే ఉపాధ్యాయుల బదిలీలు

**మన దునియా,హైదరాబాద్:జులై 17**

ఈ విద్యా సంవత్స రంలో టీచర్ల బదిలీ లు ప్రమోషన్ల ప్రక్రియ ఉండబోదని 2027 లో జరిగే దేశవ్యాప్త జనగణ పూర్తయిన తర్వాతే వీటిని చేప డతామని విద్యాశాఖ సెక్రెటరీ యోగిత రాణా, స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో కొందరు ఉపాధ్యాయ సంఘాల నేతలు టీచర్ల బదిలీలు చేప ట్టాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాను కలిశారు. టీచర్లకు నిర్వహించే టెట్ ను ఆన్లైన్ విధానంలో కాకుండా మాన్యువల్ గానే నిర్వహించాలని వారు కోరారు. బోధించే సబ్జెక్టులకు అనుగుణంగానే టెట్ ఉండాలని అర్హత మార్కులను తగ్గిం చాలని ఉపాధ్యాయ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. దీనిపై ఆమె స్పందిస్తూ.. ఇప్పట్లో బదిలీలు ఉండవని జనగణన ముగిసిన తర్వా తే బదిలీలపై ముందుకెళ్తామని తెలిపారు. వీటిలో కొన్ని అంశాలపై చర్చిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 'సర్' కొనసాగుతు న్నది. తర్వాత జనగణన ఉంటుంది. మొత్తం ప్రక్రియ ముగి యాలంటే 2027 ఫిబ్రవరి వరకు ఆగాల్సిందే.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# లైన్స్ క్లబ్ సేవలు మరువలేనివి

**మన దునియా, జులై 17,మంచిర్యాల జిల్లా**




లైన్స్ క్లబ్ ఆప్ ఇంటర్నేషనల్ 320జి మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉన్నటువంటి ప్రెస్ క్లబ్ లో మూడు సిమెంట్ బెంచ్ లను లైన్స్ క్లబ్ ఇవ్వడం జరిగిందనీ. ఈ సందర్భంగా లయన్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సొత్తుకు సుదర్శన్, లైన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల గౌతం చారి మాట్లాడుతూ. 210 దేశాలలో ఉన్న ఏకైక స్వచ్ఛంద సంస్థ లైన్స్ క్లబ్. దీని ముఖ్య ఉద్దేశం సేవా కార్యక్రమాలు చేయడం. మందమర్రి రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ప్రయాణికులకు సౌకర్యార్థం సిమెంట్ బెంచీలు , ఉచిత కంటి ఆపరేషన్లు, అన్నదాన కార్యక్రమాలు, స్థానికులకు షుగర్, బీపీ వంటి ఉచిత పరీక్షలు మరి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ. ఎవరైనా ఒక వ్యక్తి అకస్మాత్తుగా మరణించినట్లు అయితే ఆ మరణించి నటువంటి వ్యక్తి కంటి పోరా ద్వారా కంటి చూపు లేనటువంటి వ్యక్తులకు కంటి చూపు తెప్పించిన వాళ్ళం అవుతామని వారి సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ లయన్ జాకీర్, కోశాధికారి లయన్ బుర్ర ఆంజనేయులు, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ తౌటం శ్రీను, డైరెక్టర్ లయన్ బింగి రాజన్న, డైరెక్టర్ లయన్ కొక్కుల మధు, లయన్ తాడి కొండ లూథర్ , లయన్ శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**




హత్య కేసులో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష పడింది. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెలువరించింది. మెండోరా పోలీస్‌స్టేషన్ పరిధిలో..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెండోరా మండలం దూద్‌గావ్ గ్రామానికి చెందిన భాగ్యవతి నివాసానికి ఎదురుగా ఉండే బుచ్చన్న ఇంటి ముందు ఉన్న వేపచెట్టు విషయంలో నాలుగేళ్లుగా వివాదం ఉంది. ఈ క్రమంలో 2022 జూన్? 2వ తేదీన ఉదయం సుమారు 9 గంటల సమయంలో భాగ్యవతి కుమారుడు వసంత్‌తో బుచ్చన్న గొడవకు దిగాడు. వసంత్ తలను గోడకు బుచ్చన్న పలుమార్లు కొట్టగా అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ గాయాలకు చికిత్స పొందుతూ బాధితుడు వసంత్? మరణించాడు. బాధితులు అదేరోజు మెండోరా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ గోవర్ధన్ రెడ్డి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి, సమగ్ర ఆధారాలను సేకరించి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.

**విచారణ అనంతరం..**

విచారణలో ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా నేరం రుజువైంది. దీంతో 1వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు నిజామాబాద్ న్యాయమూర్తి హరీష నిందితుడు బుచ్చన్నకు పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నేరస్థుడికి శిక్ష పడడానికి కృషి చేసినటువంటి సీఐ గోవర్ధన్ రెడ్డి, ఆర్మూర్ రూరల్ సీఐ (అప్పటి) జాన్ రెడ్డి , అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింహా రెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ గోవింద్ ఎస్సై, సీహెచ్? మురళీధర్? రాజు ఏఎస్సై, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ఎం. విషన్ గౌడ్ కానిస్టేబుల్, లక్ష్మణ్ కానిస్టేబుల్, రాజులను సీపీ సాయి చైతన్య, అభినందించారు

# గృహజ్యోతి పథకంపై ఎల్‌నినో ఎఫెక్ట్.. 4 లక్షల మందికి స్కీమ్ కట్

**మన దునియా,హైదరాబాద్:జులై 17**



తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకంపై ఎల్‌నినో ప్రభావం పడింది. వర్షాభావం, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఫ్యాన్లు, కూలర్లు, బోర్ మోటార్ల వినియోగం పెరగడంతో అనేక కుటుంబాల విద్యుత్ వినియోగం 200 యూనిట్లు దాటింది. దీంతో జీరో విద్యుత్ బిల్లు ప్రయోజనం కోల్పోతున్నారు. ఉత్తర తెలంగాణ ఎన్‌పీడీసీఎల్ పరిధిలోని 18 జిల్లాల్లో జూన్ నెలలో సుమారు 4 లక్షల మంది లబ్ధిదారులు పథకానికి దూరమయ్యారు. మొత్తం 26.54 లక్షల అర్హుల్లో 22.59 లక్షల మందికే జీరో బిల్లులు అందగా, ప్రభుత్వం రూ.99.18 కోట్ల సబ్సిడీ చెల్లించింది. కాగా, పెరిగిన విద్యుత్ బిల్లులతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సొంతింటి కల నెరవేరింది.. లబ్ధిదారుల ముఖం మురిసింది:ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి







- ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం :
- 299 మంది లబ్ధిదారులకు రూ.14.95 కోట్ల విలువ చేసే ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ
- ప్రతి గ్రామం తాండాలో ఇందిరమ్మ ఇండ్లు
- సొంతిల్లు లేని పేదలు ఉండకుండా చూస్తాం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శు క్రవారం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 299 మంది లబ్ధిదారులకు రూ. 14.95 కోట్ల విలువే చేసే ( ప్రతి ఒక్క ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు) ఉత్తర్వు పత్రాలను ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు.సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబానికి ఒక ప్రాథమిక హక్కుగా భావిస్తూ ప్రభుత్వం పెద్ద ఎత్తున గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గ్రామాలు, తండాలు అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ కొనసాగిస్తోందని చెప్పారు. తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 3,500 ఇళ్లను మంజూరు చేశామని, తొలి విడతలో అవకాశం రాని అర్హులైన వారికి రెండో విడతలో మరో 2,500 ఇళ్లను మంజూరు చేసి ప్రతి అర్హుడికి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందించే ఏర్పాట్లు ప్రభుత్వం చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో పేద కుటుంబాలు అప్పుల భారం లేకుండా తమ కలల ఇంటిని నిర్మించుకునే అవకాశం లభిస్తుందన్నారు.మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, గృహ పథకాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలను ఎక్కువగా మహిళల పేరుమీదే అమలు చేస్తున్నామని చెప్పారు. కుటుంబానికి మహిళే ఆర్థిక, సామాజిక బలం అనే నమ్మకంతో ప్రభుత్వం అన్ని కార్యక్రమాల్లో మహిళలను కేంద్రబిందువుగా నిలుపుతోందన్నారు.పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ అసలైన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో ఎన్నో కుటుంబాలు సొంత ఇంటి కోసం ఎదురు చూసినా, ప్రస్తుతం అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, లబ్ధిదారుల ఆనందమే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమం, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధిని సమన్వయం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ మరియు డిఆర్ఓ, గీత, డి ఈ, రాజ్యలక్ష్మి, ఆయా మండలాల లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భాస్కర్ రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు మాజీ అధ్యక్షులు, డీసీసీ కార్యవర్గ సభ్యులు సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నరేష్, జనార్దన్,గోవర్ధన్ రెడ్డి, సంజయ్, అంబర్ సింగ్, బాల్ రాజు, నవీన్ గౌడ్, వాసు, చందర్ నాయక్, మోహన్, ఉమ్మాజి నరేష్, పొలసాని శ్రీనివాస్, అప్పల రాజన్న, అమృతపూర్ గంగాధర్ ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు , అధికారులు, లబ్ధిదారులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను మర్యాద పూర్వకంగా కలిసిన మద్దెల భవాని

**మన దునియా, జులై 17,మంచిర్యాల జిల్లా**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశం కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను మాదిగ శక్తి మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మద్దెల భవాని శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, గౌరవప్రదమైన జీవితం, స్వేచ్ఛ, భద్రత వంటి మౌలిక హక్కులను కల్పించింది. అయినప్పటికీ, తెలంగాణ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలు, ముఖ్యంగా మహిళలు, ఇప్పటికీ కుల వివక్ష, అవమానాలు, లైంగిక వేధింపులు, హింస వంటి సంఘటనలను ఎదుర్కొంటున్నారు.ఎస్సీ, ఎస్టీ మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, హత్యలు, మానభంగం వంటి ఘటనలను అరికట్టేందుకు ప్రభుత్వం మరియు సంబంధిత శాఖలు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలి. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో కుల వివక్ష, మానసిక వేధింపులు, లైంగిక వేధింపులు కొనసాగిస్తున్నాయని అన్నారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఉద్యోగులు మరియు వారి కుటుంబాలు తీవ్ర సామాజిక, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. కేవలం కులం కారణంగా కార్యాలయాల్లో వివక్షకు గురవుతూ అవమానాలు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఉన్నాయి.ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కింద కేసులు నమోదవుతున్నప్పటికీ, బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం, ఆర్థిక సహాయం సకాలంలో అందడం లేదు. గత ఐదేళ్లుగా అనేక మంది మహిళలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది.అందువల్ల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ తక్షణమే జోక్యం చేసుకుని:ఎస్సీ, ఎస్టీ మహిళలకు సమగ్ర రక్షణ కల్పించాలి.బాధితులకు చట్టబద్ధమైన న్యాయం, ప్రభుత్వం ప్రకటించిన పరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో కుల వివక్ష, లైంగిక వేధింపులను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలి.రాజ్యాంగబద్ధమైన హక్కులను పరిరక్షిస్తూ సంబంధిత చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వివక్ష నిర్మూలనకు కృషి చేయాలి.పై అంశాలపై మీ కమిషన్ తక్షణ చర్యలు తీసుకొని ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులను పరిరక్షించాలని కోరారు.



# సంక్షేమం--అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి





**రూ.1.90 కోట్ల విలువైన కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమాన్ని హక్కుగా భావిస్తూ పేద ప్రజల ఆర్థిక భారం తగ్గించే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాభూపతి రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రూ.1,90,22,040 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 190 మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, ఉపాధి కల్పన వంటి అన్ని కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. విద్యారంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల వంటి చర్యల ఫలితంగా దాదాపు ఐదు వేల మందికి పైగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వదిలి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం ప్రభుత్వ విద్యా విధానంపై ప్రజల్లో పెరిగిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడం ద్వారా స్వయం ఉపాధికి ప్రోత్సాహం కల్పించడంతో పాటు, మహిళా సంఘాలకు నియోజకవర్గంలో ఏడు బస్సులను పంపిణీ చేసి వారిని యజమానులుగా తీర్చిదిద్దామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో సుమారు రూ.70 వేల కోట్ల వడ్డీలేని రుణాలను ప్రభుత్వం అందిస్తోందని, జిల్లాలోనే రూ.44 కోట్ల వడ్డీ మాఫీ చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగానికి రైతు భరోసా, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో రైతులకు అండగా నిలుస్తున్నామని, పేద కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేసి ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగ నిర్మూలన కోసం రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించి పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.ఆధ్యాత్మిక రంగానికి కూడా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని చెప్పారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులు కేటాయించడం ఇందుకు నిదర్శనమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని పనిచేసే పార్టీ అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని పురోగతి దిశగా నడిపిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భాస్కర్ రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు మాజీ అధ్యక్షులు, డీసీసీ కార్యవర్గ సభ్యులు సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నరేష్, జనార్దన్,గోవర్ధన్ రెడ్డి, సంజయ్, అంబర్ సింగ్, బాల్ రాజు, నవీన్ గౌడ్, వాసు, చందర్ నాయక్, మోహన్, ఉమ్మడి నరేష్, పొలసాని శ్రీనివాస్, అప్పల రాజన్న, అమృతపూర్ గంగాధర్ ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు , అధికారులు, లబ్ధిదారులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# హత్యాయత్నం క్రిమినల్ అప్పీలు కొట్టివేత, ఐదేళ్ల జైలుశిక్ష ఖరారు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**


ముగ్గురు ముద్దాయిలకు ఐదేళ్ల కఠిన జైలుశిక్ష విధించిన నిజామాబాద్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు తీర్పును కొట్టివేయాలని సెషన్స్ కోర్టులోఅప్పీలు దాఖలు హత్యయత్నం కేసులో దోషులుగా నిర్ధారణ అయిన ముగ్గురు అప్పీలుదారుల క్రిమినల్ అప్పీలును కొట్టివేస్తు నిజామాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత శుక్రవారం తీర్పు చెప్పారు. సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి కోర్టు వెలువరించిన పదకొండు పేజీలు అప్పీలు తీర్పులోని వివరాలు తెలిపారు. నిజామాబాద్ నగరం లోని హాస్మి కాలనీకి చెందిన షేక్ నజీర్, సయ్యద్ అబ్దుల్ రిజ్వాన్, సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ ఎదురు ఎదురు ఇళ్లవారు. సయ్యద్ అబ్దుల్ రిజ్వాన్ తరచుగా తన ఇంటిపై నిలబడి షేక్ నజీర్ ఇంటిదిక్కు చూసేవాడు ఇలా చూడటం వలన తమ ఇళ్లలోని ఆడవారికి ఇబ్బందిగా ఉన్నదని చెప్పాడు. ఇలా అనడంతో నజీర్ తో గొడవపడి.. “నీవేందిరా.. నాకు చెప్పేది. నా ఇష్టం వచ్చినట్లు చేస్తాను నీవు ఏమి చెసుకుంటావో చేసుకో అంటు, నీ అంతు చూస్తానంటూ బెదిరించా డు”. ఈ విషయంలో స్థానిక కార్పొరేటర్ ముఖీమ్ పంచాయతీ జరిగి రాజీ చేశారు. అయిన రిజ్వాన్ ప్రవర్తనలో మార్పు రాలేదు. యాదావిదిగా అలాగే ప్రవర్తించడంతో 29 జూన్, 2020 న మధ్యాహ్నంలు ప్రవర్తించడంతో 29 జూన్, 2020 న మధ్యాహ్నం గొడవపడి నజీర్ ను బయటకు రా.. రా అనడంతో అతని తమ్ముడు షేక్ అబ్దుల్ తాలిబ్ బయకు రావడంతో అతనిని నెట్టివేయగా నజీర్ బయటకు రావడంతో అతనిని సయ్యద్ అబ్దుల్ రిజ్వాన్ అతని తమ్ముడు అబ్దుల్ రెహ్మాన్ వాళ్ళ స్నేహితుడు మహమ్మద్ అజార్ లు గల్లపట్టి, చేతులతో కొట్టారు. రిజ్వాన్ తనవద్ద ఉన్న చాకుతో నజీర్ కుడివైపు కడుపులో పొడిచి హత్యాయత్నం చేశారు. అతనికి రెహ్మాన్, సంహకరించారనే హత్యాయత్నం నేరారోపణలు నిర్ధారణ అయినట్లు నిజామాబాద్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు 31 మార్చి, 2026 తీర్పు చెప్పింది. తీర్పును దోషలు అయిన రిజ్వన్, రెహ్మాన్, అజార్ లు జిల్లా సెషన్స్ కోర్టులో అప్పీలు దాఖలు చేశారు. వారి అప్పీలును స్వీకరించిన కోర్టు ప్రాసిక్యూషన్ వాదనలు, దోషుల తరపున న్యాయవాది వాదనలు విన్నది. దిగువ కోర్టు చెప్పిన తీర్పును సమర్దిస్తూ అప్పీలును కొట్టివేసింది. ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షను ఖరారు చేస్తు సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ తీర్పు చెప్పారు.




# కనకదుర్గ స్టీల్స్‌లో గాయపడిన కార్మికుడి వైద్యంపై కుటుంబ సభ్యుల ఆందోళన

**అపోలో నుంచి సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలింపు**

**వ ం న**
**దునియా,వీర్లపల్లి:జులై 17**



రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం వీర్లపల్లి గ్రామంలోని కనకదుర్గ స్టీల్స్ (శివశక్తి స్టీల్స్) పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు తీవ్రంగా గాయపడిన ఘటనపై కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిహార్‌కు చెందిన భరత్ కుమార్ మిశ్రా (46) ఈ నెల జూలై 10న పరిశ్రమలోని ఎలక్ట్రికల్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో ఆయన శరీరం సుమారు 75 శాతం వరకు కాలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రమాదం అనంతరం యాజమాన్యం భరత్ కుమార్‌ను హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించినట్లు సమాచారం. అయితే, వారం రోజుల పాటు అక్కడ చికిత్స కొనసాగిన అనంతరం, వైద్యుల సూచనలను పట్టించుకోకుండా ఖర్చు తగ్గించుకునే ఉద్దేశంతో బలవంతంగా సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ నిర్ణయం వల్ల రోగి ఆరోగ్య పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు, భరత్ కుమార్‌కు మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.మరోవైపు, పరిశ్రమ యాజమాన్యం మానవత్వంతో వ్యవహరించి కార్మికుడికి అవసరమైన పూర్తి వైద్య సహాయం అందించాలని తోటి కార్మికులు కూడా కోరుతున్నారు.గమనిక: పై కథనంలో పేర్కొన్న యాజమాన్యంపై ఆరోపణలు కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు చేసినవే. ఈ ఆరోపణలపై కనకదుర్గ స్టీల్స్ యాజమాన్యం స్పందన తెలియాల్సి ఉంది..

# వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**శాంతిభద్రతలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై విస్తృత చర్చ**



**మన దునియా,హనుమకొండ: జులై 17**

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రజలకు మెరుగైన సేవల అందుబాటు, అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు సంబంధించి పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు.జిల్లాలో ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రజాప్రతినిధులు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు భరోసా కల్పించేందుకు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## పిడుగుపాటు ఘటనల్లో మృతి చెందిన 8 కుటుంబాలకు రూ.6 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా సాయం విడుదల



**మన దునియా,జోగులాంబ గద్వాల,జులై 17**

జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లో రూ. 6 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని సంబంధిత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఈనెల 13వ తేదీన ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సిస్టమ్ ద్వారా వారి ఖాతాలకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, బాధితులకు తక్షణ ఆర్థిక ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిబంధనల మేరకు ఎక్స్‌గ్రేషియా సాయాన్ని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మల్దకల్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన బి. నవీన్ కుమార్, రాజోలి మండలం రాజోలి గ్రామానికి చెందిన కుర్వ వెంకటేష్, మల్దకల్ మండలం పవనపల్లి (హెచ్), పాల్వాయికి చెందిన కె. రాఘవేంద్ర, గద్వాల మండలం బాస్లచెరువు గ్రామానికి చెందిన గొల్ల శశిధర్, అలంపూర్ మండలం క్యాతూర్ గ్రామానికి చెందిన వేముల రాజు, ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామానికి చెందిన పెద్ద నర్సింహులు, మల్దకల్ మండలానికి చెందిన కుమారి వడ్డె ఆదిలక్ష్మి, గద్వాల మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన బి. రాజుకు రూ.6.00 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల మేరకు సత్వర ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కలెక్టర్ తెలియజేశారు.

## కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అభివృద్ధి పై దిశ సమావేశాన్ని నిర్వహించారు.




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**




ఈ సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా దిశా కమిటీ చైర్మన్ సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు వెంకటరమణారెడ్డిలి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఆరుతడి పంటలపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రతి ఒక్కరికి ఉపాధి లభించేలా క్షేత్రస్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



## కాజీపేట నూతన బస్టాండ్ భూకేటాయింపుపై రైల్వే జీఎం, డీఆర్ఎంతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య భేటీ

**కాజీపేట బస్టాండ్ భూకేటాయింపు ప్రక్రియ వేగవంతం చేయాలని వినతి**

**మన దునియా,హైదరాబాద్: జులై 17**





కాజీపేటలో ప్రతిపాదిత నూతన బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన రైల్వే భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) డా. ఆర్. గోపాలకృష్ణన్‌లను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం భూ మార్పిడి అంశంపై వారితో ఎంపీ విస్తృతంగా చర్చించారు.కాజీపేట సిగ్నల్ జంక్షన్ పరిధిలో కొత్త బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన రైల్వే భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో సమాన విలువ ప్రాతిపదికన మార్పిడి చేయాలని రైల్వే శాఖ 2025 జూన్ 4న ప్రతిపాదించినప్పటికీ, ఏడాదికిపైగా గడిచినా ప్రక్రియ ముందుకు సాగలేదని ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరించారు.భూ మార్పిడి కోసం వరంగల్--హనుమకొండ ప్రాంతంలో అనువైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. భూ మార్పిడి ప్రక్రియను పూర్తి చేసేందుకు రైల్వే, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన నిర్వహించి, అవసరమైన చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.భూ మార్పిడి ప్రక్రియలో జాప్యం కారణంగా కొత్త బస్టాండ్ నిర్మాణం ఆలస్యమవుతోందని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకొని త్వరితగతిన సంయుక్త స్థల పరిశీలన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త కాజీపేట బస్టాండ్ నిర్మాణం పూర్తయితే వరంగల్, హనుమకొండ, కాజీపేట త్రి-సిటీ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ పేర్కొన్నారు. రైల్వే స్టేషన్, జాతీయ రహదారులకు సమీపంలో ఆధునిక బస్టాండ్ ఏర్పాటుతో ప్రయాణికుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, బస్సుల రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు, ట్రాఫిక్ రద్దీ తగ్గింపు, ప్రజా రవాణా అనుసంధానం మెరుగుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.

## ఆకస్మిక తనిఖీ కలెక్టర్





**బోధన్ లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్**
**మౌలిక సదుపాయాలను పెంపొందించేందుకు నిధులు మంజూరు**
**పారిశుధ్య కాంట్రాక్టు ఏజెన్సీకి షోకాజ్**
**నోటీసు జారీ చేయాలని ఆదేశం**
**మెరుగైన సేవల ద్వారా ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు కల్పిస్తామని వెల్లడి**
**అసంతృప్తి ఆసుపత్రిలో అపరిశుభ్రతపై కలెక్టర్**
**హాస్పిటల్ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు.ఆసుపత్రిలోని అవుట్ పేషంట్ బ్లాక్, కాన్పుల విభాగం, ఇమ్మ్యూనైజేషన్ గది, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ తదితర విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణను, శిథిలావస్థకు చేరిన ఐసోలేషన్ వార్డు భవనాన్ని పరిశీలన జరిపారు. ఆసుపత్రి ఆవరణ, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య కాంట్రాక్టు ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. పరిస్థితిలో మార్పు రాకపోతే కాంట్రాక్టు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డితో కలిసి బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, డీఎంహెచ్ఒ డాక్టర్ రాజశ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి రికార్డులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు స్టేట్ మెంట్లను నిశితంగాపరిశీలించారు. సుపత్రిలో నెలకొని ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. బాన్సువాడ తో పాటు సరిహద్దు ప్రాంతాల నుండి గర్భిణీలు ఈ ఆసుపత్రిని సందర్శిస్తున్నారని, ప్రతి నెల సగటున 200 వరకు కాన్పులు జరుగుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో బర్త్ వెయిటింగ్ రూం ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మెడికో లీగల్ కేసులు కూడా ఎక్కువగానే వస్తున్నందున, భద్రతాపరమైన అంశాల రీత్యా బోధన్ ఆసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా పోలీసు ప్రతిపాదిస్తామని తెలిపారు. శాఖకువైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మౌలిక సదుపాయాలను, వైద్యులను, సిబ్బందిని సమకూరుస్తామని, అయినా కూడా వైద్య సేవలలో లోపాలు ఉంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. స్థానిక ఆర్డీఓ నేతృత్వంలో ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహించి, ఆసుపత్రి నిర్వహణ తీరుతెన్నులపై తనకు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, స్థానిక వైద్యాధికారులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# దళిత ఉప సర్పంచ్‌పై దాడి ఆరోపణలు..









**సర్పంచ్ హేమలత,ఆమె భర్తపై పోలీసుకు ఫిర్యాదు**

**ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని దళిత సంఘాల డిమాండ్**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:డిచ్‌పల్లి, జూలై 17:**

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం సుద్దులం గ్రామ సర్పంచ్ తీనేటీ హేమలత, ఆమె భర్త లక్ష్మణ్ రెడ్డిపై ఉప సర్పంచ్ చెవిటి నరేష్ డిచ్‌పల్లి పోలీసులకు, నిజామాబాద్ ఏసీపీకి ఫిర్యాదు చేశారు.ఉప సర్పంచ్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల బుధవారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయంలో హైమాక్స్ లైట్లకు సంబంధించిన రూ.60 వేల బిల్లుపై సంతకం చేయాలని సర్పంచ్ భర్త లక్ష్మణ్ రెడ్డి ఒత్తిడి చేశారని ఆరోపించారు. బిల్లుపై పాలకవర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుందామని చెప్పగా, తనను దుర్భాషలాడుతూ బిల్లు, చెక్కుపై వెంటనే సంతకం చేయాలని బెదిరించారని తెలిపారు. సంతకం చేయకపోతే చంపేస్తానని కూడా బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనను మొబైల్ ఫోన్‌లో వీడియో తీయడానికి ప్రయత్నించగా సర్పంచ్ హేమలత తనపై దాడి చేశారని నరేష్ ఆరోపించారు. తాను ఉప సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి దళితుడినైన తనను కులం పేరుతో అవమానిస్తూ, మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్, ఆమె భర్తపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.ఉప సర్పంచ్ ఫిర్యాదు మేరకు డిచ్‌పల్లి ఎస్సై ఆరిఫ్ శుక్రవారం సుద్దులం గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. పలువురి వాంగ్మూలాలు నమోదు చేసి ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు.

**దళిత సంఘాల ధర్నా**



ఈ ఘటనపై దళిత సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత ఉప సర్పంచ్ చెవిటి నరేష్‌ను కులం పేరుతో దూషించి, దాడికి పాల్పడడం ఖండనీయమని పేర్కొన్నారు. శుక్రవారం సుద్దులం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి, సర్పంచ్ హేమలత, ఆమె భర్త లక్ష్మణ్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.దళితులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం, పోలీసులు ఉపేక్షించరాదని, బాధితుడికి తక్షణ న్యాయం చేయాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ధర్పల్లి, జక్రాన్‌పల్లి మండలాలకు చెందిన దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ దిగ్గజం గ్యారీ సోబర్స్ కన్నుమూత

క్రికెట్ ప్రపంచంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. క్రీడా చరిత్రలోనే అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా ప్రపంచవ్యాప్తంగా కీర్తి పొందిన వెస్టిండీస్ దిగ్గజం సర్ గ్యారీఫీల్డ్ సోబర్స్ (గ్యారీ) కన్నుమూశాడు. ఆయన వయసు 89 సంవత్సరాలు. ఆయన మరణంతో క్రికెట్ క్రీడలో ఒక శకం ముగిసినట్లయింది. బ్యాట్‌తోనూ, బంతితోనూ అద్భుతాలు సృష్టించి, ఆల్‌రౌండర్ అనే పదానికి అసలైన నిర్వచనంగా నిలిచిన సోబర్స్, తన వెనుక చెరగని వారసత్వాన్ని విడిచి వెళ్లాడు.ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు బాదిన తొలి ఫస్ట్-క్లాస్ క్రికెటర్‌గా సోబర్స్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడు. 1968లో స్వాన్సీలోని సెయింట్ హెలెన్స్ మైదానంలో ఈ అరుదైన ఘనతను సాధించాడు. నాటింగ్‌హామ్‌షైర్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ, గ్లామోర్గాన్‌పై జరిగిన మ్యాచ్‌లో ఆయన ఈ రికార్డు సృష్టించాడు. క్రికెట్ అభిమానుల హృదయాల్లో ఈ ఘట్టం ఎప్పటికీ పదిలంగా ఉంటుంది.బార్బడోస్‌లో జన్మించిన సోబర్స్, తన అసాధారణ ప్రతిభతో అతి చిన్న వయసులోనే క్రికెట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు. కేవలం 16 ఏళ్ల వయసులోనే 1953లో ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాతి ఏడాదే వెస్టిండీస్ టెస్ట్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. 1958లో పాకిస్థాన్‌పై జరిగిన టెస్టులో అజేయంగా 365 పరుగులు చేసి, అప్పటి టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఈ రికార్డును 1994లో విండీస్ మరో దిగ్గజం బ్రియాన్ లారా అధిగమించే వరకు పదిలంగా నిలిచింది.సోబర్స్ తన 38వ ఏట 1974లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సోబర్స్ ఆటలోని అన్ని విభాగాల్లోనూ చూపిన ప్రతిభ కారణంగా, ప్రపంచవ్యాప్తంగా ఆయనకు ఎనలేని ప్రజాదరణ ఉండేది. తన అద్భుతమైన అంతర్జాతీయ కెరీర్‌లో సోబర్స్ 93 టెస్టులు ఆడి, 57.78 సగటుతో 8,032 పరుగులు చేశాడు. అలాగే, 34.03 సగటుతో 235 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో 5,000కు పైగా పరుగులు చేసిన ఆటగాళ్లలో ఇప్పటికీ నాలుగో అత్యధిక బ్యాటింగ్ సగటు ఆయనదే కావడం విశేషం.ఆయన ఫస్ట్-క్లాస్ రికార్డు కూడా అంతే అద్భుతంగా ఉంది. మొత్తం 383 మ్యాచ్‌లలో 28,000కు పైగా పరుగులు చేసి, 1,000కు పైగా వికెట్లు తీశాడు. బార్బడోస్, నాటింగ్‌హామ్‌షైర్, సౌత్ ఆస్ట్రేలియా జట్లకు ఆయన ప్రాతినిధ్యం వహించాడు. క్రికెట్‌కు ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా, 1975లో సోబర్స్‌ను 'సర్' బిరుదుతో సత్కరించారు. ఆయన ప్రభావం తరతరాలుగా క్రికెటర్లపై కొనసాగుతూనే ఉంది. కేవలం గొప్ప ఆటగాడిగానే కాకుండా, భవిష్యత్ ఆల్‌రౌండర్లను అంచనా వేయడానికి ఒక కొలమానంగా సోబర్స్ ఎప్పటికీ గుర్తుండిపోతాడు.



# భారత్‌కు గట్టి దెబ్బ... గాయంతో మూడో వన్డేకు వాషింగ్టన్ సుందర్ దూరం



ఇంగ్లండ్‌తో జరగనున్న నిర్ణయాత్మక మూడో వన్డేకు ముందు టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భారత ఆఫ్‌స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ తొడ కండరాల గాయం (హ్యామ్‌స్ట్రింగ్) కారణంగా చివరి వన్డే మ్యాచ్‌కు దూరమయ్యాడు. లార్డ్స్ వేదికగా ఆదివారం జరగనున్న ఈ మ్యాచ్‌కు సుందర్ అందుబాటులో ఉండడని జట్టు వర్గాలు స్పష్టం చేశాయి.గురువారం కార్డిఫ్‌లో జరిగిన రెండో వన్డేలో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఈ గాయమైంది. 33వ ఓవర్లో పరుగు పూర్తిచేసే క్రమంలో సుందర్ గాయపడ్డాడు. వెంటనే ఫిజియో కమలేష్ జైన్ మైదానంలోకి వచ్చి ప్రథమ చికిత్స చేసి, తొడకు భారీగా స్ట్రాపింగ్ కట్టారు. అయితే, ఆ తర్వాతి బంతికే పేసర్ సాకిబ్ మహమూద్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ బట్లర్‌కు క్యాచ్ ఇచ్చి సుందర్ (2) ఔటయ్యాడు. ఆ తర్వాత ఫీల్డింగ్‌కు కూడా రాలేదు. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ సబ్‌స్టిట్యూట్‌గా ఫీల్డింగ్ చేశాడు. "పరుగు కోసం ప్రయత్నిస్తున్నప్పుడే సుందర్ గాయపడ్డాడు. అతని హ్యామ్‌స్ట్రింగ్ గాయం తీవ్రంగానే కనిపిస్తోంది" అని బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ మ్యాచ్ అనంతరం తెలిపారు. ప్రస్తుతం మూడు మ్యాచ్‌ల సిరీస్ 1-1తో సమంగా ఉంది. సుందర్ గాయం నుంచి కోలుకోవడానికి కొన్ని వారాలు పట్టే అవకాశం ఉండటంతో, అతని స్థానంలో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు తుది జట్టులో చోటు దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. తొలి వన్డేలో అజేయంగా 52 పరుగులు చేసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన సుందర్ లేకపోవడం జట్టుకు పెద్ద లోటు. ఇప్పటికే హార్దిక్ పాండ్యా, హర్షిత్ రాణా, నితీశ్ కుమార్ రెడ్డి వంటి ఆల్‌రౌండర్లు గాయాలతో జట్టుకు దూరంగా ఉండటం గమనార్హం.

# భారత్‌కు రోహిత్-కోహ్లీ.. ఇంగ్లాండ్‌కు జో రూట్: కుంబ్లే

**రూట్‌ను విరాట్, రోహిత్‌తో పోల్చిన కుంబ్లే**

**ఈ ముగ్గురూ ఒత్తిడిలో ఇన్నింగ్స్ నిర్మిస్తారని ప్రశంస**

**రూట్ వన్డే శైలిపై ప్రత్యేక వ్యాఖ్యలు**

**ముగ్గురూ బంతిని చూసి స్పందిస్తారని వివరణ**


**తక్కువ రిస్క్‌తో ఎక్కువ పరుగులు ఇచ్చే షాట్లని ఎంచుకుంటారని ప్రశంస**

టీమిండియాకు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఎంత కీలక ఆటగాళ్లో ఇంగ్లండ్‌కు జో రూట్ అంతే కీలకమని మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే అన్నాడు. ఒత్తిడిలో ఇన్నింగ్స్‌ను నిలబెట్టే సామర్థ్యం ఈ ముగ్గురిలోనూ ఒకేలా ఉంటుందని చెప్పాడు. కార్డిఫ్‌లో జరిగిన రెండో వన్డేలో రూట్ ఆడిన 99 పరుగుల ఇన్నింగ్స్‌పై స్పందిస్తూ కుంబ్లే ఈ వ్యాఖ్యలు చేశాడు.234 పరుగుల లక్ష్య ఛేదనలో రూట్ 133 బంతుల్లో 99 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇన్నింగ్స్‌ను చివరి వరకు నడిపించి ఇంగ్లండ్‌కు నాలుగు వికెట్ల విజయాన్ని అందించాడు. అయితే గస్ అట్కిన్సన్ బౌండరీ కొట్టడంతో రూట్ ఒక్క పరుగు తేడాతో సెంచరీ మిస్ చేసుకున్నాడు.రూట్ ఇప్పటికీ సంప్రదాయ వన్డే శైలిలోనే బ్యాటింగ్ చేస్తాడని కుంబ్లే పేర్కొన్నాడు. మిగతా ఇంగ్లండ్ బ్యాటర్లు ఆరంభం నుంచే దూకుడుగా ఆడగా, రూట్ మాత్రం ఓపికగా ఇన్నింగ్స్‌ను నిర్మించాడని చెప్పాడు. స్ట్రైక్‌ను మారుస్తూ, గ్యాప్‌లలోకి బంతిని పంపిస్తూ ఒత్తిడిని తగ్గించడంలో అతను సిద్ధహస్తుడని కొనియాడాడు. అవసరం లేని సమయంలో రిస్క్ షాట్లు ఆడకపోవడమే అతని బలం అని వివరించాడు.ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్‌తో పోలిస్తే రూట్ ప్రత్యేకత స్పష్టంగా కనిపించిందని కుంబ్లే అభిప్రాయపడ్డాడు. పరిస్థితులు సహకరించని పిచ్‌పై కూడా బ్రూక్ టీ20 తరహా షాట్లు ఆడేందుకు ప్రయత్నించాడని, రూట్ మాత్రం వన్డే బ్యాటింగ్‌కు ఆదర్శంగా నిలిచే ఇన్నింగ్స్ ఆడాడని పేర్కొన్నాడు.రూట్, విరాట్, రోహిత్ విజయాల వెనుక ఉన్న అసలు రహస్యం కూడా ఇదేనని కుంబ్లే చెప్పాడు. ఈ ముగ్గురు ముందే షాట్ నిర్ణయించుకోరని, బంతిని చూసి స్పందిస్తారని వివరించాడు. తక్కువ రిస్క్‌తో ఎక్కువ పరుగులు ఇచ్చే షాట్లనే ఎంచుకుంటారని తెలిపాడు. అలాంటి ఆటతీరు జట్టుకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని కుంబ్లే అభిప్రాయపడ్డాడు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## ఓటీటీలోకి వచ్చేసిన 'మా ఇంటి బంగారం'.. 4 భాషల్లో సమంత సూపర్ హిట్ మూవీ స్ట్రీమింగ్




స్టార్ హీరోయిన్ సమంత సుమారు మూడేళ్ల విరామం తర్వాత 'మా ఇంటి బంగారం' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు. థియేటర్లలో బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయిలో వసూళ్లు రాబట్టిన ఈ సినిమా, ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు ఓటీటీ వేదికపైకి వచ్చేసింది. హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రాల్లో రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన తొలి తెలుగు సినిమాగా చరిత్ర సృష్టించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, ఇప్పుడు డిజిటల్ ప్రియుల ముందుకు వచ్చింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ 'జియో హాట్‌స్టార్' దక్కించుకుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే గురువారం అర్ధరాత్రి నుంచే ఈ చిత్రం స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ సినిమాను విడుదల చేశారు. దీంతో దక్షిణాది సినీ ప్రియులు ఈ చిత్రాన్ని వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు. థియేటర్లలో కుటుంబ ప్రేక్షకులను, ముఖ్యంగా మహిళలను ఎంతగానో ఆకట్టుకున్న ఈ సినిమా, ఇప్పుడు ఓటీటీలోనూ అదే ఆదరణ పొందుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ యాక్షన్ కామెడీ డ్రామాకు టాలెంటెడ్ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వం వహించారు. గతంలో సమంతతో 'ఓ బేబీ' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని అందించిన ఆమె, మరోసారి తనదైన శైలిలో ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది హ్యాట్రిక్ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకు మరో ప్రత్యేకత ఏమిటంటే, సమంత స్వయంగా నిర్మాతగా మారి 'ట్రాలాలా పిక్చర్స్' బ్యానర్‌పై రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరులతో కలిసి ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. వరుస పరాజయాల తర్వాత సుదీర్ఘ విరామం తీసుకున్న సమంత, 'మా ఇంటి బంగారం'తో అదిరిపోయే పునరాగమనం చేశారు. పెద్దగా అంచనాలు లేకుండానే విడుదలైనప్పటికీ, పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. సమంత పవర్‌ఫుల్ నటన, నందిని రెడ్డి టేకింగ్ సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, శ్రీముఖి, గౌతమి, ఆనంద్, లక్ష్మి వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటించగా, సంతోశ్ నారాయణన్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన వారు ఇప్పుడు జియో హాట్‌స్టార్‌లో వీక్షించవచ్చు.

## తెలుగు ఇండస్ట్రీని ఆకాశానికెత్తిన రకుల్ ప్రీత్.. బాలీవుడ్‌పై తీవ్ర విమర్శలు



టాలీవుడ్, బాలీవుడ్ చిత్ర పరిశ్రమల పనితీరుపై కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని సహకార స్ఫూర్తిని కొనియాడిన ఆమె, బాలీవుడ్‌లో మాత్రం అభద్రతాభావం, అసూయ వంటి ధోరణులు ఎక్కువగా కనిపిస్తాయని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్, తన సినీ ప్రయాణం మొదలైన తెలుగు చిత్ర పరిశ్రమపై ప్రశంసలు కురిపించారు. "టాలీవుడ్‌లో ఒకరి సినిమాలను మరొకరు బహిరంగంగా ప్రోత్సహిస్తారు. తోటి నటీనటుల చిత్రాల ట్రైలర్లను వడుదల చేయడం, వేడుకలకు హాజరవ్వడం వంటివి ఇక్కడ సాధారణం. వృత్తిపరమైన పోటీ ఉన్నప్పటికీ, ఒకరి విజయాన్ని మరొకరు మనస్ఫూర్తిగా ఆస్వాదిస్తారు" అని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంలో బాలీవుడ్ పరిస్థితి భిన్నంగా ఉంటుందని, అక్కడ అసూయ, అభద్రతాభావం కారణంగా పరస్పర సహకారం చాలా తక్కువని ఆమె అన్నారు. కొందరు కావాలనే ఇతరులపై ప్రతికూల ప్రచారాలు (నెగెటివ్ పీఆర్ క్యాంపెయిన్లు) నిర్వహిస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "తెలుగు పరిశ్రమలో ఐక్యత, సహృద్భావం మెండుగా ఉంటాయి. ఈ లక్షణాలను హిందీ పరిశ్రమ కూడా అలవర్చుకుంటే అది మరింత బలోపేతం అవుతుంది" అని రకుల్ సూచించారు. గతంలోనూ అల్లు అర్జున్, మహేశ్ బాబు వంటి అగ్ర హీరోల వినయాన్ని, వృత్తి పట్ల వారికున్న నిబద్ధతను ఆమె కొనియాడారు. దక్షిణాదిలో గడించిన అనుభవాలే తన కెరీర్‌ను తీర్చిదిద్దాయని, ఇక్కడి ప్రేక్షకుల ఆదరణ వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఆమె కృతజ్ఞత చాటుకున్నారు. రకుల్ చేసిన ఈ వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తన ఎదుగుదలకు తోడ్పడిన పరిశ్రమ పట్ల ఆమె చూపిన గౌరవానికి నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సరికొత్త సామాజిక క్యాంపెయిన్.. రకుల్, సమంతలకు కాజల్ సవాల్!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ తన లేటెస్ట్ చిత్రం 'ది ఇండియన్ స్టోరీ' ప్రమోషన్స్‌లో భాగంగా సామాజిక అవగాహన క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. పురుగుమందుల వాడకం, ఆహార కల్తీ, దానివల్ల ప్రజల ఆరోగ్యంపై పడుతున్న దుష్ప్రభావాలను ఈ సినిమాలో చూపించారు. చేతన్ డీకే దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో కాజల్, శ్రేయస్ తల్పడే జంటగా నటించారు. ఈ క్రమంలో, కాజల్ 'చటొప్త్రుఘ్యాత్శీబతీూశ్రీఖ్వ' (మీ ప్లేట్ లో ఏముంది) అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. తన రాత్రి భోజనం ఫోటోను సోషల్ మీడియాలో పంచుకుంటూ, మనం తినే ఆహారం నిజంగా సురక్షితమేనా అని ప్రశ్నించింది. ప్రతి ఒక్కరూ తాము తినే ఆహారం పట్ల మరింత శ్రద్ధ వహించాలని కోరింది. ఈ ఛాలెంజ్‌లో టాలీవుడ్ స్టార్ హీరోయిన్లు రకుల్ ప్రీత్ సింగ్, సమంతలను కూడా పాల్గొనమని సవాల్ విసిరింది. నటుడు శ్రేయస్ తల్పడే కూడా కాజల్ అభిప్రాయాన్ని బలపరుస్తూ పోస్ట్ చేశాడు. ప్రజలందరూ బాధ్యతాయుతమైన వినియోగదారులుగా మారాలని, మనం ప్లేట్లలో పెట్టుకుని తినే ఆహారం వెనుక ఉన్న అసలు నిజాలు, నివేదించబడని సమస్యలపై చర్చ జరగాలని శ్రేయస్ పిలుపునిచ్చాడు. ఈ చిత్రం వివరాల్లోకి వస్తే... జీ స్టూడియోస్, ఎమ్ఐజీ ప్రొడక్షన్ స్టూడియోస్ సమర్పకులుగా వ్యవహరించాయి. సాగర్ బి. షిండే కథ అందించడంతో పాటు, నిర్మాతగానూ వ్యవహరించారు. ఈ చిత్రం జూలై 24న తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. కాజల్ సృష్టించిన ఈ ఛాలెంజ్ నెటిజన్ల నుంచి మంచి స్పందన అందుకుంటోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com